ప్రజా విశ్వంభర V3 NEWS

రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

ఎస్ కే యం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ డిమాండ్



విశ్వంభర, మహబూబాబాద్: భారత రైతాంగానికి నరేంద్ర మోడీ కేంద్ర ,ప్రభుత్వం రాతపూర్వకంగా వ్రాసి ఇచ్చి నేటికీ ఆరు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఎస్కేయం జిల్లా కమిటీ కన్వీనర్ గుజ్జు దేవేందర్ అన్నారు . ఇందులో భాగంగా ఎస్ కే యం జాతీయ ,రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ కే యం జిల్లా కన్వీనర్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు . ధర్నా అనంతరం ఏఐయుకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న , ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు , ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు నల్లపు సుధాకర్ ,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల సాయిలు , ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనప పొమ్మయ్య , తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి మల్లేశం లు మాట్లాడుతూ 2020 2021 సంవత్సరాల లో 13 నెలల పాటు మూడు నల్ల వ్యవసాయచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా సంయుక్త సార్ మోర్చా ఎస్ కే యం ఆధ్వర్యంలో జరిగిన దీక్షల సందర్భంగా కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దిగివచ్చి రైతాంగం పెట్టిన షరతులను అంగీకరిస్తూ మోడీ ప్రభుత్వం వ్రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలు ఆరు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేటికీ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఇప్పటికైనా ఎం ఎస్ పి సీటు ప్లస్ కనీస మద్దతు ధర చట్టాన్ని రైతు రుణ విముక్తి చట్టాన్ని తేవాలని 2025 కేంద్ర విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర విత్తన చట్టం సవరణ నియమాలను ఉపసంహరించుకోవాలని బివిజి రాంజీ ఉపాధి చట్టాన్ని రద్దు చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అమెరికా మరియు యూరప్ యూనియన్ దేశాలతో మోడీ కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యం ఒప్పందం పేరుతో అసమాన చీకటి ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని రైతు కూలీలని రక్షించుకుందాం భారత ఆర్థిక వ్యవస్థను కాపాడుకుందామని ఎస్ కే యం దేశవ్యాప్తంగా ఉద్యమిస్తుందని వారు గుర్తు చేశారు . కేంద్ర ప్రభుత్వం , ఇచ్చిన హామీలను అమలు చేయనట్లయితే ఎస్ కే యం నాయకత్వన దేశవ్యాప్తంగా రైతాంగాన్ని పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాన్ని మరింత విస్తృతంగాను తీవ్రంగాను కొనసాగిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అనంతరం వినతి పత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ కి అందజేశారు . ఇంకా ఈ కార్యక్రమంలో జడ సత్యనారాయణ , సమ్మెట రాజమౌళి , షేక్ బాబన్న , దేవత్ హేమానాయక్ , ఉమ్మగాని సత్యం , వంగూరు వెంకన్న ,మోకాళ్ళ మురళీకృష్ణ ,సంఘం పొంగుపుల్లన్న , ,మైల యాకన్న ,గజ్జి లింగన్న .దేవ పంగు బిక్షం , ,షేక్ మొహమ్మద్ మద్ది వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

అంబేద్కర్ నగర్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



విశ్వంభర, హుస్నాబాద్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన దేశంగా భారతదేశం గుర్తింపు పొందిందన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించాలనే లక్ష్యంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తుచేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ హక్కులు, విలుపలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గడిపే మల్లేష్, నగేష్, తగరపు రాజయ్య, కుమార్, మొగిలి, బాబు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ సమగ్రత సందేశంతో 'వందే భారత్' సినిమా ప్రదర్శన



విశ్వంభర, చిక్కడపల్లి : మతసామరస్యం, జాతీయ సమగ్రతను చాటుతూ ప్రముఖ మెజీషియన్ మల్లం రమేష్ రూపొందించిన 'వందే భారత్' సినిమా ప్రదర్శన హైదరాబాద్ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించారు. భిన్న మతాలు, సంస్కృతులు, భాషల సమాహారమైన భారతదేశంలో మత ఘర్షణలతో సమాజంలో చిచ్చుపెట్టి దేశ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను ఈ చిత్రంలో వాస్తవికంగా ఆవిష్కరించారు. కొత్త నటీనటులు ప్రధాన పాత్రల్లో పరిణతితో నటించగా, ప్రముఖ నటుడు సుమన్ అతిథి పాత్రలో కీలకంగా కనిపించారు. సినిమా ప్రదర్శన అనంతరం జరిగిన సభలో గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి మాట్లాడుతూ.. తెలుగు సినీ రంగంలో 'వందే భారత్' వంటి సాహసోపేతమైన ఇతివృత్తంతో గతంలో సినిమాలు అరుదుగా వచ్చాయని అన్నారు. చిత్రంలోని కొన్ని సంఘటనలు వాస్తవ ఘటనలను గుర్తుచేస్తాయని పేర్కొన్నారు. ఆర్థిక లాభాలను ఆశించకుండా సమాజానికి మంచి సందేశం అందించాలనే ఉద్దేశంతో రమేష్ ఈ చిత్రాన్ని నిర్మించడం అభినందనీయమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాలని కోరారు. అనంతరం మల్లం రమేష్‌ను సత్కరించారు. రమేష్ మాట్లాడుతూ.. సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

' అమ్మ ముద్ద ' కార్యక్రమంలో పాల్గొన్న గుగులోత్ రమేష్ నాయక్



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ గాంధీపురం గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్ టీచర్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మముద్ద కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి భర్త రమేష్ నాయక్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ..చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం , ప్రతి చిన్నారికి పౌష్టికాహారమే బలం అని , చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బాటలు వేయడం, బాల్యంలోనే మంచి ఆహారపు అలవాట్లను పెంపొందించడం ముఖ్యమని ,మరియు ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలనీ ప్రతి తల్లి ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలనీ , అంతేకాకుండా పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు చాలా అభినందనీయం గా అని బాలల బంగారు భవిష్యత్తుకు పోషకాహారమే పునాది వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అని , ఆమె గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో గాంధీపురం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడి స్కూల్ స్టాప్ విద్యార్థిని , విద్యార్థులు , తదితరులు , పాల్గొన్నారు .

బాలికల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఐఈఓ

రాష్ట్రస్థాయి ర్యాంకుల సాధనకు కృషి చేయాలి

విశ్వంభర, హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. మాధవరావు హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదుల్లో బోధన తీరును పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. కళాశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ప్రిన్సిపల్, అధ్యాపకులతో సమావేశమై విద్యా ప్రమాణాలు, ఫలితాలపై సమీక్షించారు.గత విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థినులను అభినందించారు. ఈ ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించడంతోపాటు రాష్ట్రస్థాయి ర్యాంకులు దక్కించుకునేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు మెరుగైన బోధన అందించి వారి ప్రతిభను వెలికితీయాలని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి. లలిత, అధ్యాపకులు డి. రవీందర్, ఎస్. సదానందం, టి. నిర్మలాదేవి, బి. లక్ష్మయ్య, డి. కర్ణాకర్, కె. స్వరూప, ఎస్. కవిత, జి. కవిత, ఆస్మా ఫిర్దోస్, ఓ. రాణి, జూనియర్ అసిస్టెంట్లు ఎస్. రాములు, కె. గీతాంజలి, రికార్డు అసిస్టెంట్ టి. రమాదేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.




ఓబీసీ కాలమ్ లేకుంటే జనగణన బహిష్కరిస్తాం: జాజుల



విశ్వంభర, హిమాయత్ నగర్: జాతీయ జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చి బీసీ కులగణన చేపట్టకపోతే దేశవ్యాప్తంగా జనగణన బహిష్కరణకు సిద్ధమవుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. డిసెంబర్ 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న బీసీల జనభేరికి 29 రాష్ట్రాల నుంచి బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకర్‌రావుతో కలిసి జనభేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ.. ఓబీసీ కాలమ్ కోసం ఆరు నెలలుగా ఆందోళనలు చేస్తున్నా కేంద్రం స్పందించడం లేదన్నారు.కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రధాని మోదీతో మాట్లాడి ఓబీసీ కాలమ్ చేర్పించాలని డిమాండ్ చేశారు. కేశన శంకర్‌రావు మాట్లాడుతూ.. ప్రతి బీసీ కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని కోరారు. సమావేశంలో గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాం కుర్మా, బి. మణి మంజరి, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, రావులపాలెం నరేష్ ప్రజాపతి, మేక వెంకటేశ్వరరావు, బోలగాని వెంకట శివరావు గౌడ్, తారకేశ్వరి, గూడూరు భాస్కర్, ముప్పాల గోపి, బండిగారి రాజు, మహేష్ మేరు తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ సాగు భూమికి బలం రైతుకు లాభం..



విశ్వంభర, ఇనుగుర్తి: ఆర్గానిక్ సాగుతో భూమిలో ఉన్న కెమికల్స్ తొలగిపోయి బలం చేకూరుతుందని,అదే సమయంలో రైతులకు లాభదాయకమైన దిగుబడులు లభించి లాభదాయకం అవుతుందని భారతీయ కంపెనీ ఏడబ్ల్యుపిఎల్ అగ్రికల్చర్ ట్రైనర్ నరేందర్,హెల్త్ ట్రైనర్ కరుణాకర్,వెల్త్ ట్రైనర్ వసంతరావు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో ఆరోగ్య భారత్ సంపన్నభారత్(హెల్త్ ఇండియా వెల్త్ ఇండియా) లో భాగంగా రైతులకు సహజ సాగుపై భారతీయ కంపెనీ ఆశ్లీ పిఎస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులకు సేంద్రియ సాగు కు కంపెనీ సమర్థవంతమైన ప్రోడక్టను తయారు చేసిందని ఇవి రసాయన ఎరువులు,పురుగుల మందుల కన్నా అతి తక్కువ ధరలకు లభించి భూములకు,పంటలకు అత్యధిక మేలు చేకూరుస్తాయని చెప్పారు. దేశానికి 16 సం.లు సేవలందించిన మేజర్ సంజీవ్ కుమార్ భారత దేశ రైతులను, వారి భూములను రసాయన ఎరువులు, సాగు నుంచి కాపాడడం కోసం సంబంధిత కంపెనీని ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు.కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ బైరు రమేష్,రైతులు పాల్గొన్నారు బైరు శ్రీనివాస్ గౌడ్.బైరు శ్రీరాములు,గుండ్ల యాకయ్య,బత్తిని రాములు,బైరు యాదగిరి,ప్రసాద్,మురళి, నాయిని కొమరయ్య,పంజాల దేవరాజు, బైరు యాదగిరి,వేణు,పంజాల రమేష్, చెడుపాక రమేష్,మునిగింటి దర్గయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఐఎన్‌టీయూసీ మార్చ్.. కార్మిక హక్కులపై గళం



విశ్వంభర, హైదరాబాద్ : రాజ్యాంగం కల్పించిన హక్కులు, కార్మికుల సంక్షేమం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని ఐఎన్‌టీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 'సంవిధాన్ రక్షక్ మార్చ్' నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కనీస వేతన సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజ్యాంగం కార్మికులు, పేదలు, బలహీన వర్గాలకు సమాన హక్కులు, గౌరవం, న్యాయం కల్పించే పునాది అని జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. రాజ్యాంగ సూత్రాలు, కార్మిక హక్కులు, సామాజిక భద్రత, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణలో ట్రేడ్ యూనియన్లు,కార్మికులు అప్రమత్తంగా ఉండాలని నాయకులు కోరారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్ యాదవ్, ఉమా నాగేంద్ర మణి, భాస్కర్‌రెడ్డి, ఆదిల్ షరీఫ్, వికాస్‌కుమార్ యాదవ్, ఎల్.డి. పాల్, గుడిశాల అబ్రహం మల్లేష్, వినోద్‌కుమార్, రాకేష్ యాదవ్, అశోక్, సత్యనారాయణ రాజు, నవీన్‌బాబు, మురళీగౌడ్, శ్యామ్‌రావు, సమద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లు, ప్రజారవాణా విస్తరణతోనే ట్రాఫిక్‌కు చెక్

హైడ్రా కమిషనర్



విశ్వంభర, హైదరాబాద్ : నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే ప్రజారవాణాను చివరి మైలు వరకు విస్తరించడంతో పాటు ఫుట్‌పాత్‌లు, సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సిటీ బస్సుల మధ్య అనుసంధానం పెంచాలని, రహదారులకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. రాయదుర్గంలోని టీహబ్‌లో గురువారం ప్రారంభమైన 'సైబరాబాద్ మూవ్స్-2026' సదస్సులో ప్యానెల్ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజారవాణా, సైకిల్ ట్రాక్‌లు, ఫుట్‌పాత్‌లు, వర్షపు నీటి పారుదలకు సంబంధించిన సదుపాయాలను కొన్ని ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టులుగా అభివృద్ధి చేసి చూపించాలని సూచించారు. హైడ్రా చేపట్టిన చెరువుల, నాలాల పునరుద్ధరణ పనుల తరహాలో అభివృద్ధి ఫలితాలను ప్రజలకు చూపిస్తే వారి మద్దతు లభిస్తుందన్నారు. బహుళ అంతస్తుల భవనాలు పెరుగుతున్న నేపథ్యంలో నగర ప్రణాళికలను మార్చాలని, మార్కెట్లకు ప్రత్యేక స్థలాలు కేటాయిస్తే రహదారులు, ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాల వల్ల కలిగే ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ చర్చలో సైబరాబాద్ జాయింట్ సీపీ సుప్రీత్‌సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ బి. జనార్దన్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వినయ్‌కుమార్‌తో కలిసి పాదయాత్ర చేసిన కిషన్‌రెడ్డి



విశ్వంభర, చిక్కడపల్లి : సప్తమాక్ భారత్ పాదయాత్రలో భాగంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి స్థానిక బీజేపీ యువ నాయకుడు వినయ్‌కుమార్, కుటుంబ సభ్యులతో కలిసి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రాంతంలో పాదయాత్ర చేశారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్డుపక్కన చాయ్ తాగుతూ సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా తన ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో చాయ్ బిల్లు చెల్లించారు. ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా తమ మధ్యకు వచ్చి ఆప్యాయంగా మాట్లాడటంపై స్థానికులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పూసరాజు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహ శంకుస్థాపనకై బయలుదేరిన గిరిజన నాయకులు



విశ్వంభర, త్రిపురారం: తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు మద్దిమడుగులో శ్రీ సంతు సేవా లాల్ మహారాజ్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమానికి, నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి గారి ఆదేశాను సారం త్రిపురారం మండలం గిరిజన నాయకులు ప్రయాణాన్ని సాగించడం జరిగింది. ఈ క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలంపల్లి జానయ్య, జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, సర్పంచ్ లు ధనవత్ మధు, ధనవత్ కిషన్, ఇస్లావత్ హన్మంత్, మహిళా మండల అధ్యక్షురాలు ధనవత్ పద్మ, మాజీ ఎంపీటీసీ వంకుడోత్ మంగ్త,నాగ నాయక్, ఉపసర్పంచ్ సర్దార్ నాయక్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హక్కులకు రక్షణ కవచం భారత రాజ్యాంగం: కేపీ మురళీకృష్ణ



విశ్వంభర, నల్లకుంట : భారత రాజ్యాంగం దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు అన్ని వర్గాలకు సమాన హక్కులు, న్యాయం కల్పిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేపీ మురళీకృష్ణ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ అంబర్‌పేట నియోజకవర్గం నల్లకుంట డివిజన్ సత్యనగర్ బస్తీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. అంబేద్కర్ దూరదృష్టితో రూపొందించిన రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలు నేటికీ అనేక హక్కులు పొందుతున్నారని, సామాజిక న్యాయం, సమానత్వానికి రాజ్యాంగం బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి హక్కులను కాపాడుతూ అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా రాజ్యాంగం మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూదిగాని లింగం, కిరణ్‌కుమార్, బస్తీ పెద్దలు రాజేందర్, రామచందర్, జగదీష్, శాంతక్క తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి పాదయాత్రలో స్వచ్ఛతకు పెద్దపీట



విశ్వంభర, హైదరాబాద్ : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి చేపట్టిన నషాముక్త భారత్ పాదయాత్ర స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని చాటుతోంది. యాత్రలో పాల్గొన్న ప్రజలు, కార్యకర్తలు వినియోగించిన ఖాళీ వాటర్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను సేకరించేందుకు కేంద్రమంత్రి ఆదేశాలతో ప్రత్యేక స్వచ్ఛత బృందం పాదయాత్ర వెంటే కదులుతోంది. యాత్ర సాగిన మార్గంలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ రహదారులను పరిశుభ్రంగా ఉంచుతోంది. ఒకవైపు డ్రగ్స్ వ్యతిరేక చైతన్యం కల్పిస్తూనే, మరోవైపు పరిసరాల పరిశుభ్రతపై ఆచరణాత్మక సందేశాన్ని అందిస్తున్న ఈ కార్యక్రమంపై నగర వాసులు, పర్యావరణ ప్రేమికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.